నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ఎస్ఐఈఎస్‌లో పీజీడీఎం

ముంబయిలోని ఎస్ఐఈఎస్- స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్... 2024-2026 విద్యా సంవత్సరానికి పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

◆ పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం)
◆ పీజీడీఎం (ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్)
◆ పీజీడీఎం (బయో టెక్నాలజీ)

అర్హతలు: కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-03-2024.
వెబ్‌సైట్: https://siessbs.edu.in/academics/programs

వాక్‌ఇన్

క్యాన్సర్ హాస్పిటల్‌లో పారామెడికల్ సిబ్బంది

చండీగఢ్‌లోని టాటా మెమోరియల్ సెంటర్‌కు చెందిన హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రిసెర్చ్ సెంటర్- తాత్కాలిక ప్రాతిపదికన 102 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

◗ స్టాఫ్ నర్స్: 50 ◗ సర్జికల్ అసిస్టెంట్: 04 ◗ ఫార్మసిస్ట్: 03 ◗ అనస్థీషియా టెక్నీషియన్: 04 ◗ అసిస్టెంట్ (అకౌంట్స్): 01 ◗ క్లర్క్: 02 ◗ అసిస్టెంట్ (పర్చేజ్ అండ్ స్టోర్): 01 ◗ క్లర్క్ (పర్చేజ్ అండ్ స్టోర్): 01 ◗ క్లర్క్ (హెచ్ఆర్‌డీ): 03 ◗ అసిస్టెంట్ (హెచ్ఆర్‌డీ): 01 పోస్టు ◗ క్లర్క్ (ఫార్మసీ): 01 ◗ ఫోర్‌మెన్ (సివిల్): 01 ◗ పేషెంట్ కేర్ కో-ఆర్డినేటర్: 05 ◗ ఆఫీసర్ ఇన్‌చార్జ్: 01 ◗ సీఎస్ఎస్‌డీ టెక్నీషియన్: 04 ◗ హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్: 02 ◗ ఫ్లేబోటోమిస్ట్: 06 ◗ ఈసీజీ టెక్నీషియన్: 02 ◗ నర్సింగ్ ఎడ్యుకేటర్: 01 ◗ కార్పెంటర్: 01 ◗ ప్లంబర్: 02 ◗ ఆర్ఓ టెక్నీషియన్: 01 ◗ మాసన్ కం పెయింటర్: 01 ◗ పీటీఎస్ టెక్నీషియన్: 02 ◗ జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్: 01 ◗ డెంటల్ టెక్నీషియన్: 01

అర్హతలు: ఎస్ఎస్సీ, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.
ఇంటర్వ్యూలు: 18-01-2024న ప్రారంభించారు. 31-01-2024 వరకు కొనసాగుతాయి.
ప్రదేశం: హెచ్.ఆర్.డి డిపార్ట్‌మెంట్, హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రిసెర్చ్ సెంటర్, న్యూ చండీగఢ్, మెడిసిటీ, మొహాలీ, పంజాబ్.
వెబ్‌సైట్: https://tmc.gov.in/m_events/Events/JobVacancies

ఈఎస్ఐసీ, చెన్నైలో సీనియర్ రెసిడెంట్‌లు

చెన్నైలోని ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్- ఒప్పంద ప్రాతిపదికన 37 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: అనాటమీ, కమ్యూనిటీ మెడిసిన్, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, ఆర్ఐసీయూ, ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్.
అర్హతలు: మెడికల్ పీజీ (ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ)తో పాటు పని అనుభవం.
వయసు: 45 ఏళ్ల లోపు ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు: 01-02-2024, 02-02-2024.
ప్రదేశం: ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్, కె.కె. నగర్, చెన్నై.
వెబ్‌సైట్: https://www.esic.gov.in/recruitments

బిర్లా సంస్థల్లో సీటుకు రూటు!

ఎక్కువమంది పోటీపడే ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ఐఐటీ-జేఈఈ తర్వాత బిట్స్ అడ్మిషన్ టెస్ట్ (బిట్‌శాట్) ముఖ్యమైంది. ఏటా సుమారు మూడు లక్షల మంది ఈ పరీక్ష రాస్తున్నారు. మిగిలిన పరీక్షలతో పోలిస్తే ఇది భిన్నమైందిగానూ చెప్పుకోవచ్చు. ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ, లాజికల్ రీజనింగ్ విభాగాల్లో ప్రశ్న లడగడం బిట్స్ ప్రత్యేకత.

ఇవీ కోర్సులు

■ **బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్, మెకానికల్, మాన్యుఫ్యాక్చరింగ్. ■ **బీఫార్మసీ**
■ **ఎమ్మెస్సీ:** మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయలాజికల్ సైన్సెస్, ఎకనామిక్స్, జనరల్ స్టడీస్

అర్హత: ఇంజినీరింగ్, ఎమ్మెస్సీ కోర్సులకు ఇంటర్‌లో ఎంపీసీ గ్రూపు తప్పనిసరి. బీఫార్మసీకి బైపీసీ, ఎంపీసీ రెండు గ్రూపుల విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్‌లో సంబంధిత గ్రూపులో కనీసం 75 శాతం మార్కులు సాధించాలి. సంబంధిత సబ్జెక్టుల్లోనూ విడిగా 60 శాతం మార్కులు ఉండాలి. 2024లో ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నవారూ, 2023లో ఉత్తీర్ణులైనవారే అర్హులు.

బిట్‌శాట్‌తో బీఈ, బీఫార్మసీ, ఎమ్మెస్సీ

నాలుగు విభాగాలు

ప్రవేశ పరీక్షలో 4 విభాగాలు ఉంటాయి.

పార్ట్-1లో- ఫిజిక్స్ నుంచి 30 ప్రశ్నలు, పార్ట్-2లో కెమిస్ట్రీ నుంచి 30 ప్రశ్నలు పార్ట్-3లో ఎ.ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ నుంచి 10, బి.లాజికల్ రీజనింగ్ నుంచి 20 ప్రశ్నలు, పార్ట్-4లో మ్యాథ్స్ / బయాలజీ (బీఫార్మసీ కోసం) 40 ప్రశ్నలు మొత్తం 130 ప్రశ్నలకు 3 గంటల వ్యవధి కేటాయించారు. సెక్షన్ల వారీ సమయ నిబంధనలు లేవు. ప్రతి సరైన జవాబుకూ 3 మార్కులు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. నిర్ణీత సమయం కంటే ముందే ప్రశ్నలన్నింటికీ జవాబులు గుర్తించినవారికి అదనంగా 12 ప్రశ్నలు లభిస్తాయి. మ్యాథ్స్/ బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లాజికల్ రీజనింగ్ ఒక్కో విభాగం నుంచి 3 చొప్పున ఇవి ఉంటాయి. వీటికి సరైన సమాధానాలు గుర్తిస్తే అదనపు మార్కులు పొందవచ్చు.

అయితే ఈ విధానం ఎంచుకున్నవారు ముందు గుర్తించిన 130 ప్రశ్నలకూ జవాబులు మార్చుకోవడానికి అవకాశం ఉండదు. ప్రశ్నలు ఆంగ్ల మాధ్యమంలోనే అడుగుతారు.

ప్రోత్సాహకాలు

బిట్‌శాట్‌లో మెరుగైన స్కోరుతో మెరిసినవారికి స్కాలర్‌షిప్పు లభిస్తుంది. ప్రతిభ, అవసరాల ప్రాతిపదికన వీరికి 15 నుంచి వంద శాతం ట్యూషన్ ఫీజులో రాయితీ ఇస్తున్నారు. ఏటా సుమారు 30 శాతం మంది విద్యార్థులకు ఈ తరహా ప్రోత్సాహకాలను అందుకుంటున్నారు. మెరిట్ అవార్డు స్కీమ్‌లో భాగంగా.. పరీక్షలో టాప్ ఒక శాతంలో నిలిచినవారు ఫీజులో వంద శాతం, టాప్ 2 శాతం విద్యార్థులు ఫీజులో 40 శాతం స్కాలర్‌షిప్పు పొందవచ్చు. మెరిట్ కమ్ నీడ్ అవార్డుల్లో భాగంగా టాప్ 3 శాతం విద్యార్థులు ఫీజులో 80 శాతం స్కాలర్‌షిప్పు అందుకోవచ్చు. బిట్స్‌లో కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రాంగణ నియామకాల ద్వారా మేటి సంస్థల్లో ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగాలకు ఎంపికవుతున్నారు.

ఏ విభాగంలో ఏ ప్రశ్నలు?

ఆంగ్లం: భాషపై ప్రాథమిక అవగాహనను పరిశీలిస్తారు. గ్రామర్, ఒకాబ్యులరీ, రీడింగ్ కాంప్రహెన్షన్, కంపోజిషన్ విభాగాల్లో ప్రశ్నలుంటాయి. ఇంగ్లిష్‌ను ఎలా అర్థం చేసుకుంటున్నారో తెలుసుకునేలా వాటిని అడుగుతారు.

లాజికల్ రీజనింగ్: తర్కం, కచ్చితత్వం తెలుసుకునేలా ఈ ప్రశ్నలు వస్తాయి. వెర్బల్ విభాగం నుంచి.. ఎనాలజీ, క్లాసిఫికేషన్, సిరీస్ కంప్లీషన్, లాజికల్ డిడక్షన్, చార్ట్ లాజిక్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. నాన్ వెర్బల్ విభాగంలో.. ప్యాటర్న్ పర్సెప్షన్, ఫిగర్ ఫార్మేషన్ అండ్ అనాలిసిస్, పేపర్ కటింగ్, ఫిగర్ మ్యాట్రిక్స్, రూల్ డిటెక్షన్‌లో ప్రశ్నలు సంధిస్తారు.

గణితం: ఆల్జీబ్రా, త్రికోణమితి, టూ డైమెన్షనల్ కోఆర్డినేట్ జామెట్రీ, త్రీ డైమెన్షనల్ కోఆర్డినేట్ జామెట్రీ, డిఫరెన్షియల్ కాలిక్యులస్, ఇంటిగ్రల్ కాలిక్యులస్, ఆర్డినరీ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, ప్రాబబిలిటీ, వెక్టార్స్, స్టాటిస్టిక్స్, లీనియర్ ప్రోగ్రామింగ్, మ్యాథమెటికల్ మోడలింగ్ అధ్యాయాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

బయాలజీ: డైవర్సిటీ ఇన్ లివింగ్ వరల్డ్, సెల్: లైఫ్, స్ట్రక్చర్, ఫంక్షన్. జెనెటిక్స్ అండ్ ఎవల్యూషన్, ప్లాంట్స్, యానిమల్స్, రీప్రొడక్షన్, గ్రోత్ అండ్ మూమెంట్ ఇన్ ప్లాంట్స్, రీ ప్రొడక్షన్ గ్రోత్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్ హ్యూమన్స్, ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్, బయలాజీ అండ్ హ్యూమన్ వెల్ఫేర్, బయోటెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ విభాగాల్లో ప్రశ్నలు సంధిస్తారు.

ఫిజిక్స్: యూనిట్స్ అండ్ మెజర్‌మెంట్స్, కైనమాటిక్స్, న్యూటన్ లాస్ ఆఫ్ మోషన్, ఇంపల్స్ అండ్ మొమెంటమ్, వర్క్ అండ్ ఎనర్జీ, రొటేషనల్ మోషన్, గ్రావిటేషన్, సోలిడ్స్, ఫ్లూయిడ్స్ మెకానిక్స్, ఆసిలేషన్స్, వేవ్స్, హీట్ అండ్ థర్మోడైనమిక్స్, ఎలక్ట్రోస్టాటిక్స్, కరెంట్ ఎలక్ట్రిసిటీ, మ్యాగ్నటిక్ ఎఫెక్ట్ ఆఫ్ కరెంట్, ఎలక్ట్రో మ్యాగ్నటిక్ ఇండక్షన్, ఆప్టిక్స్, మోడర్న్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్ డివైజెస్ అధ్యాయాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

కెమిస్ట్రీ: స్టేట్స్ ఆఫ్ మ్యాటర్, అటామిక్ స్ట్రక్చర్, థర్మోడైనమిక్స్, ఫిజిక్స్ అండ్ కెమికల్ ఈక్విలిబ్రియా, ఎలక్ట్రోకెమిస్ట్రీ, కెమికల్ కైనటిక్స్, హైడ్రోజన్ అండ్ ఎస్ బ్లాక్ ఎలిమెంట్స్, పీ, డీ అండ్ ఎఫ్ బ్లాక్ ఎలిమెంట్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ అండ్ హైడ్రో కార్బన్స్ ప్రిన్సిపుల్స్, స్టీరియో కెమిస్ట్రీ, ఆర్గానిక్ కాంపౌండ్స్, ఎన్విరాన్‌మెంటల్ కెమిస్ట్రీ, ఎక్స్‌పరిమెంటల్ కెమిస్ట్రీల నుంచి ప్రశ్నలు అడుగుతారు.



కటాఫ్ అంచనా

ఈ సంస్థల్లో బీటెక్ కెమికల్, సివిల్ బ్రాంచీల కంటే ఎమ్మెస్సీ ఎకనామిక్స్, మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో చేరడానికి ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. అందువల్ల ఎమ్మెస్సీ కటాఫ్ స్కోర్ వాటికంటే ఎక్కువగా ఉంది. మొత్తం 390కి 220 మార్కులు పొందినవారు ఏదైనా క్యాంపస్‌లో ఏదో ఒక ఇంజినీరింగ్ విభాగంలో సీటు ఆశించవచ్చు. ఎమ్మెస్సీ జనరల్ స్టడీస్ కోర్సు ఒక్క పిలానీ క్యాంపస్‌లోనే అందుబాటులో ఉంది. ఎమ్మెస్సీ కోర్సుల్లో చేరినవారు ఏడాది అనంతరం డ్యూయల్ డిగ్రీ చదువుకోవచ్చు. మొదటి ఏడాది కోర్సులో చూపిన ప్రతిభతో ఈ సీట్లు కేటాయిస్తారు. ఈ విధానం ఎంచుకున్నవారు ఐదేళ్ల వ్యవధితో నచ్చిన బ్రాంచీలో ఇంజినీరింగ్‌తోపాటు ఎమ్మెస్సీ పూర్తి చేసుకోవచ్చు. ఇక్కడి ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులు నాలుగేళ్లకే పూర్తవుతాయి. మిగతా వాటిలో ఈ వ్యవధి ఐదేళ్లు. ఈ పరీక్షలో పొందిన స్కోరుతో ఎన్నో ఇతర సంస్థలూ ప్రవేశాలు కల్పిస్తున్నాయి.

ఇదీ షెడ్యూల్

ఆన్‌లైన్ దరఖాస్తులు: సెషన్-1 లేదా రెండింటికీ కలిపి ఏప్రిల్ 11 వరకు స్వీకరిస్తారు. ఒక్క సెషన్-2లోనే పరీక్ష రాయాలనుకున్నవారు మే 22 నుంచి జూన్ 10లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ పరీక్షలు: సెషన్-1 మే 21 నుంచి 26 వరకు నిర్వహిస్తారు. సెషన్-2 జూన్ 22 నుంచి 26 వరకు. రోజూ రెండు విడతల్లో ఇవి ఉంటాయి.
ఫీజు: ఏదో ఒక సెషన్ కోసమే అయితే పురుషులకు రూ.3400, మహిళలకు రూ.2900. రెండు సెషన్లలోనూ రాయడానికి పురుషులకు రూ.5400, మహిళలకు రూ.4400. **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం

వెబ్‌సైట్: https://www.bitsadmission.com/

మేటి స్కోరు కోసం

▲ సిలబస్ వివరాలు ప్రకటనలో పేర్కొన్నారు. వాటిని శ్రద్ధగా పరిశీలించాలి.
▲ ఎన్‌సీఈఆర్‌టీ 11, 12 తరగతుల పాఠ్యపుస్తకాల నుంచే ప్రశ్నలు రూపొందిస్తారు.
▲ ముందుగా సబ్జెక్టులవారీ పాఠ్యపుస్తకాల్లోని ప్రాథమికాంశాలు, భావనలు బాగా అధ్యయనం చేయాలి. ముఖ్యమైనవాటిని రివిజన్‌కు వీలుగా నోట్సు రాసుకోవాలి.
▲ పాత ప్రశ్నపత్రాలను నిశితంగా పరిశీలించాలి. వీటిద్వారా సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలవారీ దక్కుతోన్న ప్రాధాన్యం, ప్రశ్నలడిగే తీరు, వాటిస్థాయి గ్రహించాలి. సన్నద్ధతను అందుకు తగ్గట్టుగా మలచుకోవాలి.
▲ పరిమిత సంఖ్యలో రిఫరెన్స్ పుస్తకాలను ఎంపికచేసుకుని, వాటినే ఎక్కువ సార్లు చదవాలి.
▲ వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.
▲ ఈ పరీక్షలో.. ఆంగ్లం, లాజికల్ రీజనింగ్‌లకూ ప్రాధాన్యం ఉంది కాబట్టి వాటిపైనా దృష్టి పెట్టాలి. ఈ విభాగాల్లో మెరుగైన స్కోరు సాధించిన వాళ్లు ముందుంటారు.
▲ పరీక్షకు ముందు కనీసం పది మాక్ టెస్టులైనా రాయాలి. ఫలితాలు విశ్లేషించుకోవాలి. తప్పులు దొర్లుతున్న విభాగాల కోసం అదనపు సమయం కేటాయించుకుని సన్నద్ధం కావాలి. తర్వాతి పరీక్షలో తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి. సమయపాలననూ అసలు పరీక్షకు అనుగుణంగానే పాటించాలి.
▲ జేఈఈ మెయిన్స్ సన్నద్ధతతో బిట్‌శాట్‌ను ఎదుర్కోవచ్చు. మెయిన్స్ మాదిరి, పాత ప్రశ్నపత్రాలు బాగా సాధన చేయడం ఉపయోగపడుతుంది. ఏపీ, టీఎస్ ఎంసెట్, డీమ్డ్ సంస్థల ప్రశ్నపత్రాల అధ్యయనమూ ప్రయోజనమే.
▲ గణితంతోపాటు ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో కొన్ని ప్రశ్నలకు షార్ట్ కట్ మెథడ్స్ ద్వారా తక్కువ వ్యవధిలో జవాబు గుర్తించవచ్చు. వీటిపై అవగాహన పెంచుకోవాలి. ముఖ్యమైన సూత్రాలు ఉపయోగించే విధానంపై పట్టుండాలి.
▲ పరీక్షలో రుణాత్మక మార్కులున్నాయి. అందువల్ల ఏమాత్రం తెలియనివాటిని వదిలేస్తేనే మేలు. అలాగే జవాబు కోసం ఎక్కువ సమయం తీసుకునేవాటినీ చివరిలోనే ప్రయత్నించాలి.

బిట్‌శాట్‌కు ముందు కనీసం పది మాక్ టెస్టులైనా రాయాలి. ఫలితాలు విశ్లేషించుకోవాలి. తప్పులు దొర్లుతున్న విభాగాల కోసం అదనపు సమయం కేటాయించుకుని సన్నద్ధం కావాలి. తర్వాతి పరీక్షలో తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి. సమయపాలననూ అసలు పరీక్షకు అనుగుణంగానే పాటించాలి. జేఈఈ మెయిన్స్ సన్నద్ధతతో బిట్‌శాట్‌ను ఎదుర్కోవచ్చు

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

టెలి కాలింగ్

సంస్థ: బొనాంజా పోర్ట్‌ఫోలియో లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/4a1601

ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ మేనేజ్‌మెంట్

సంస్థ: సైచస్ మైండ్ ఇన్ఫోసిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: అమెజాన్ వెబ్ సర్వర్ నైపుణ్యం
internshala.com/i/bc745c

బ్రాండ్ మేనేజ్‌మెంట్

సంస్థ: క్రియేటివ్ స్పాట్ డిజిటల్ (ఢాకా, బంగ్లాదేశ్)
స్టైపెండ్: నెలకు రూ.6,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: అమెరికన్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సోషల్ మీడియా మార్కెటింగ్, టైమ్ మేనేజ్‌మెంట్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/1bcad3

కంటెంట్ రైటింగ్

సంస్థ: ఐడియా అషర్
స్టైపెండ్: నెలకు రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/87360a

ఆండ్రాయిడ్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: రిజల్యూట్ ఏఐ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.3,000-6,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: ఆండ్రాయిడ్, క్లౌడ్ ఫైర్‌స్టోర్, ఫైర్‌బేస్, ఫ్లట్టర్, గిట్‌హబ్, గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్, జావా, జావాస్క్రిప్ట్, కొట్లిన్, రెస్ట్ ఏపీఐ, యూజర్ ఇంటర్‌ఫేస్ (యూఐ) డెవలప్‌మెంట్, ఎక్స్ఎంఎల్
internshala.com/i/8919cb

డిజిఆస్ట్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో..

1. ఈ-కామర్స్ ఎగ్జిక్యూషన్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: సేల్స్ నైపుణ్యం
internshala.com/i/67f1e8

2. బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/60ef35

ఫైనాన్స్

సంస్థ: వన్స్ ఓన్ ఫైనాన్సర్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: అకౌంటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, స్టాక్ ట్రేడింగ్ నైపుణ్యాలు
internshala.com/i/1dea32

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: జనవరి 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/a71bbb

పీఈటీ టీచర్ అవ్వాలంటే?

కేంద్రప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను. దూరవిద్యలో బీపీఈడీ చేయాలనుంది. అవకాశం ఉందా? పీఈటీ టీచర్ అవ్వాలంటే ఏ అర్హతలుండాలి? - బి.రాము

■ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంను నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నియంత్రిస్తుంది. బీపీఈడీని దూరవిద్య ద్వారా అందించడానికి ఎన్‌సీటీఈ నిబంధనలు అనుమతించవు. అందువల్ల మనదేశంలో ఏ యూనివర్సిటీ కూడా బీపీఈడీని దూర విద్య ద్వారా అందించడం లేదు. మీకు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అవ్వాలన్న కోరిక బలంగా ఉంటే.. ప్రస్తుతం చేస్తున్న కేంద్రప్రభుత్వ ఉద్యోగానికి రెండు సంవత్సరాలు సెలవు పెట్టి, బీపీఈడీని రెగ్యులర్ విధానంలో చదవండి.

బీఈడీ, బీపీఈడీ, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, జర్నలిజం, ఎంసీఏ లాంటి ప్రొఫెషనల్ కోర్సులను రెగ్యులర్‌గా చదివితేనే వృత్తి నైపుణ్యాలు పెరుగుతాయి. మెరుగైన ఉద్యోగావకాశాలు ఉంటాయి. ఇక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అర్హతల విషయానికొస్తే- ఏదైనా డిగ్రీ చదివాక, బీపీఈడీ శిక్షణ పొంది, టీచర్ ఎలిజిబిలిటీ టెస్టులో ఉత్తీర్ణత సాధించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్టులో మంచి ప్రతిభ కనబర్చాలి. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అవ్వాలంటే.. వీటన్నింటి కంటే ముందు క్రీడల పట్ల విపరీతమైన ఇష్టంతో పాటు పిల్లలకు క్రీడలు నేర్పడంలో ఆసక్తి ఉండటం చాలా ముఖ్యం.

– ప్రొ.బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

సబ్జెక్టు పరిజ్ఞానం సరిగా గుర్తుంటోందా?

జ్ఞాపకం ఉండటం అనేది.. చదువులో రాణించడానికి శక్తికేంద్రంలా పని చేస్తుందని చెప్పొచ్చు. సమాచారాన్ని నిక్షిప్తం చేసుకోవడం, ఆలోచనల మధ్య సమన్వయం, పరిజ్ఞానాన్ని అనువర్తనం చేయడం.. వీటన్నిటికీ దృఢమైన జ్ఞాపక శక్తి ఎంతో అవసరం. దీంట్లో చాలా రకాలున్నాయి. వీటిని తెలుసుకుని, సరైన వ్యూహాలను అనుసరిస్తే.. సవ్యంగా నేర్చుకోవచ్చు. లక్ష్యాలను సాధించవచ్చు!

పాఠ్యాంశాలను నేర్చుకునే క్రమంలో ఎన్నో విషయాలను గుర్తు పెట్టుకోవాల్సి వస్తుంది. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఎంత శ్రద్ధ పెట్టినా.. కొంతకాలం తర్వాత వాటిని మర్చిపోతుంటాం. పునశ్చరణ చేయడానికి ఒక్కోసారి తగినంత సమయం కూడా ఉండదు. ఒకసారి చదివితే చాలు.. ఎప్పటికీ గుర్తుండిపోతే ఎంత బాగుంటుందో అని చాలాసార్లు అనిపిస్తుంటుంది కూడా. అసలు ఎలాంటి పద్ధతుల్లో నేర్చుకుంటే మర్చిపోకుండా ఉంటామో చూద్దాం.

వర్కింగ్ మెమరీ: రోజువారీ లక్ష్య సాధనకు అవసరమైన తాత్కాలిక సమాచారాన్ని గుర్తు పెట్టుకోవడం. గణిత సమస్యలను పరిష్కరించడం, క్లిష్టమైన వాక్యాలను అర్థం చేసుకోవడం.. దీని కిందికే వస్తాయి. ఇది లేకపోతే అవగాహన లేదా గ్రహణ సామర్థ్యం కొరవడుతుంది.

లాంగ్‌టర్మ్ మెమరీ: భవిష్యత్తు అవసరాల కోసం జ్ఞానాన్ని, నైపుణ్యాలనూ భద్రపరుచుకోవచ్చు. ఇది దృఢంగా ఉంటే.. చదివిన పాఠాలను విద్యార్థులు చక్కగా గుర్తు పెట్టుకుని పరీక్షలు బాగా రాయగలుగుతారు.

ఎపిసోడిక్ మెమరీ: కొన్ని ప్రత్యేకమైన అనుభవాలనూ, వేడుకలనూ గుర్తుచేసుకోవడం. చారిత్రక సంఘటనలు, శాస్త్రీయ ప్రయోగాలు, సాహిత్య సంబంధిత విషయాలు మొదలైనవి.

సెమాంటిక్ మెమరీ: జనరల్ నాలెడ్జ్, భావనలు లేదా ఊహలను భద్రపరచడం. పదాలకు అర్థాలు తెలుసుకోవడం, గణిత సూత్రాలను అన్వయించడం, శాస్త్రీయ సిద్ధాంతాలను గ్రహించడం.. మొదలైనవి దీనిలోకి వస్తాయి.

అయితే ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. చదువులో రాణించాలంటే జ్ఞాపకశక్తి ఒక్కటే సరిపోదు. ఏకాగ్రత, ప్రేరణ, అధ్యయన నైపుణ్యాలు, తార్కికంగా ఆలోచించడం.. మొదలైన వన్నీ అవసరం అవుతాయి. మరో సంగతి ఏమిటంటే- విషయాన్ని అర్థం చేసుకోకుండా.. గుర్తు పెట్టుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. పూర్తిగా అర్థం చేసుకుంటేనే ఎక్కువకాలంపాటు మర్చిపోకుండా ఉంటారు.

ఇవి గమనించండి

1 ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకోవడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. పజిల్స్ పూరించడం, ఏదైనా కొత్త భాష నేర్చుకోవడం లాంటివి చేయాలి.

2 సమయాన్ని ఏమాత్రం వృథా చేయకుండా ఏకధాటిగా చదివితే మంచిదని చాలామంది అభిప్రాయపడుతుంటారు. కానీ ఈ పద్ధతి సరికాదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎడతెగని అధ్యయనం బదులు మధ్యలో చిన్న విరామం తీసుకోవడం వల్ల పునరుత్తేజం పొంది సమర్థంగా నేర్చుకోగలుగుతారు.

3 యాంత్రికంగా గుర్తు పెట్టుకోవడానికే కాకుండా అర్థం చేసుకుంటూ చదవడాన్ని అలవాటు చేసుకోవాలి. 'ఎందుకు', 'ఎలా' అని ప్రశ్నించుకుంటూ చదవడంతో విషయావగాహన పెరుగుతుంది.

4 డయాగ్రమ్స్, వీడియోలను ఉపయోగిస్తూ నేర్చుకోవడం వల్ల ఆ విషయాన్ని త్వరగా మర్చిపోలేరు. చూడటంతో అనుసంధానమైన ఏ విషయమైనా ఎక్కువ కాలం గుర్తుంటుంది.

5 జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి తీసుకునే ఆహారమూ తోడ్పడుతుంది. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విట